బయోపిక్‌లో అవకాశం దక్కించుకున్న శివానీ

మిగతాది 8లో



తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY


ఇదండీ..కబురు..



ఎండాకాలంలో వరదలు..
వానాకాలంలో ఎండలు..
ప్రకృతి కూడా రూల్స్ మార్చినట్టుంది!!


సంపుటి : 23 సంచిక : 109 | శనివారం ఏప్రిల్ 05 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5




## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు.

2లో

## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

- రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి
- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందింలి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలత సమీక్ష
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష





కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా

మిగతాద్ది 2 లో



## ప్రజా సంక్షేమం కన్నా.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే సీఎం దృష్టి

- సీఎం రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు :హరీశ్‌రావు

కబురు న్యూస్,సిద్దిపేట,ఏప్రిల్ 04:
సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాసంక్షేమం కంటే.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే అవగాహన ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవాచేశారు.

2లో

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

-ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది.



## కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలని

- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
తెలుగురాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి.

02

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ



న్యూఢిల్లీ,కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి.

2లో

## శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది.

2లో

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

2లో

## సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన:ఉత్తమ్



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

- రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 04:
హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

మొదటిపేజీ తరువాయి

కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

మొదటిపేజీ తరువాయి

వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ం

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

## రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

- ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

**హైదరాబాద్,ఏప్రిల్ 4**

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ పక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు- ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం (కఎ÷ూఆ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు ఈ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।-ఔ॰ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు- ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే

## సీతమ్మకు సిరిసిల్ల బంగారు చీర

**సిరిసిల్ల,ఏప్రిల్ 4**

శ్రీరామ నవమి సందర్భంగా సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వీటిని భద్రాద్రి రామయ్యకు సమర్పించనున్నారు. శ్రీరామనవమి కోసం ఏటా ఇలా చీరను నేస్తున్నట్లు వెల్లడించారు. పది రోజుల పాటు శ్రమించి నేసిన ఈ పట్టు చీర కొంగుపై భద్రాద్రి ఆలయ మూల విరాట్‌ను నేశారు. శంఖు, చక్ర నామాలు, హనుమంతుడు, గరుత్మంతుడును చీర బోర్డర్‌పై చూడొచ్చు. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది. వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు-తో రూపొందించిన ఈ ఏడు గజాల చీర బరువు దాదాపు 800 గ్రాములు. ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు- వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాని హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

మొదటిపేజీ తరువాయి

తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

## ప్రజా సంక్షేమం కన్నా.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే సీఎం దృష్టి

మొదటిపేజీ తరువాయి

హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.. బీఆర్ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

మొదటిపేజీ తరువాయి

దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలని

మొదటిపేజీ తరువాయి

కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన శ్రీనివాస్ గార్గే



**కబురు న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 4**
బాన్సువాడ పట్టణానికి చెందిన సాయినాథ్ అనారోగ్యంతో హైదరాబాదులోని చికిత్స పొందుతుండడంతో గురువారం రాష్ట్ర బిజెపి ఓబిసి నాయకులు శ్రీనివాస్ గార్గే వారిని పరామర్శించి చికిత్స నిమిత్తం పదివేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరపున ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని నా వంతు సహాయ సహకారాలు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.

# బోధన్ లో టీ స్టాల్ నిర్వాహకుడికి ఒక రోజు జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
బోధన్ పట్టణంలోని గోశాల రోడ్డులో రాత్రి పరిమితి కి మించి టీ స్టాల్ (హోటల్) నిర్వహించిన షేక్ ఖాజా అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి శుక్రవారం బోధన్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచడంతో ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. బోధన్ పట్టణంలో రాత్రి సమయంలో నిర్దేశించిన సమయం రాత్రి. ఎమర్జెన్సీ సర్వీసెస్, మెడికల్ షాప్స్, హాస్పిటల్స్ తప్ప రాత్రి 10 :30 తర్వాత హోటల్లు కానీ దాబాలు కానీ ఏదయినా వ్యాపార సముదాయాలు ఏవైనా తెరిచి ఉంచితే చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# ఇరువురికి జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇరువురికి జైలు శిక్ష ఖరారు అయినట్లు బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ.మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి రోజు తాగిన మత్తులో 100 కు కాల్స్ చేసి పోలీసులకు విధులను చేయకుండా వారి సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇద్దరిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరుచడంతో స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన తెలిపారు.

# బోధన్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విద్యాసాగర్...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ముగిశాయి. ప్రధాన కార్యదర్శి పదవికి శుక్రవారం జరిగిన హోరాహోరీ ఎన్నికలలో సి.హెచ్.వి హనుమంతరావు పై విద్యాసాగర్ 6 ఓట్లతో విజయం సాధించారు. మిగతా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.రాములు, ఉపాధ్యక్షులు విఆర్.దేశాయ్, సహాయ కార్యదర్శి సయ్యద్ ఆఫ్సర్ పాషా, స్పోర్ట్స్,కల్చరల్ కార్యదర్శి సమ్మయ్య, లైబ్రరీ సెక్రటరి సయ్యద్ అరిఫుద్దీన్, కోశాధికారి కోటేశ్వర్ రావు, ఈసీ మెంబర్స్ టి.నర్సింహా రెడ్డి, సంగం, యం.శ్రీనివాస్ రావు, మొహమ్మద్ గౌసుద్దీన్, మధు థామర్, అబీద్ అహ్మద్, షేక్ మోసిన్, అనిల్ కుమార్, రాహుల్, ఇంద్రకరణ్, గంగాధర్ గౌడ్, రాఘవేందర్ లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి నందకుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులకు పూల మాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు... సబ్ కలెక్టర్ వికాస్ వికాస్..

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో స్థానిక అధికారులకు సూచించారు. బోధన్ మండలంలోని పంటఖుర్ధ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ పరిశీలించారు. ధాన్యం విక్రయించడానికి వచ్చిన రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కువ సమయం ఉండకుండా, ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు.



# ఆధునిక యంత్రాల ద్వారా వ్యవసాయన్ని లాభసాటిగా చేస్తాం.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల

**కబురు న్యూస్ గుజరాత్ ఏప్రిల్ 4**
గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ లో శుక్రవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ వ్యవసాయ రంగానికి సంబంధించిన దర్తి, రోటో కింగర్మయి,అట్లాంటిస్, సమయ్, ఆధునిక యంత్రాల ఫ్యాక్టరీలను ఆగ్రోస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని, అందుకు అనుగుణంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల ద్వారా నూతన యంత్రాలతో వ్యవసాయాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



విత్తనాలు, నాట్లు, కలుపు, వరి కోత, రోటవేటర్, కట్టర్ లను వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న యంత్రాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మారుస్తామన్నారు. ఈ



సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ జనరల్ మేనేజర్ యునుస్, కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలే దేశానికి శ్రీరామరక్ష

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచ రెడ్డి చరణ్...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,టౌన్,మార్చి 04 :**
మహాత్మా గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలే దేశానికి శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచ రెడ్డి చరణ్ అన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూత్ పల్లి, నడ్కుడ,చిన్న యానం,గాదేపల్లి గ్రామాలలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచరెడ్డి చరణ్ సమక్షంలో పాదయాత్ర నిర్వహించారు.ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో కార్యకర్తలతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ మాట్లాడుతూ,గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలన లో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని



కొనసాగించడం చేతకాక మతం పేరుతో బిజెపి రాజకీయం చేయాలని చూస్తుందని ఆయన అన్నారు.స్వాతంత్రం కోసం శాంతియుతంగా సత్యం అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించిన మహాత్మా గాంధీని కించపరచడమే కాకుండా రాజ్యాంగ నిర్మాత దేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కల్పించి వారికి ఆర్థిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ కల్పించి దేశంలో అసమానతలను రూపుమాపిన మహనీయుడు అంబేద్కర్ ని కించపరచడమే ఎజెండాగా పెట్టుకుందని,బిజెపి పార్టీకి ఇలాంటి విద్వేష భావజాలం ఉన్నది కాబట్టే అభివృద్ధి చేయలేక ఉద్దేశంతో రాజకీయం చేయాలని చూస్తుందని అందుకే మహనీయులైన మహాత్మా గాంధీ,అంబేద్కర్ పై విషం చిమ్ముతుందని ఆయన మండిపడ్డారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా మహాత్మా గాంధీ, అంబేద్కర్ త్యాగాలను సేవలను వారి ఆలోచన విధానాలను సిద్ధాంతాలను దేశ ప్రజలు మర్చిపోరని వారి సిద్ధాంతాలను ఆలోచన విధానాలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఆయన అన్నారు.సకల సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారెడ్డి, బోజారెడ్డి,వైయస్ గంగాధర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్రవంతి,సంజీవ్ భూమన్న భోజన్న చిన్నారెడ్డి చిలుక శ్రీనివాస్ గణేష్ భరత్ లతో పాటు నూత్ పల్లి,నడ్కుడ,చిన్న యానం,గాదేపల్లి గ్రామాల ముఖ్య కాంగ్రెస్ నాయకులతో పాటు యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 4 :**
నగరంలోని 6వ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసులో శుక్రవారం ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సురేష్ తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం 6వ టౌ న్ పరిధిలోని అక్బర్ కాలనీ (కెనాల్ కట్ట) లో సయ్యద్ పాష అతని కుటుంబంతో నివాసం ఉంటున్నాడు.అతనికి ఇద్దరు కొడుకులు,ఇద్దరు కూతుళ్లు. ఇద్దరు కూతుర్లు కూడా అతని ఇంటి పక్కనే అక్బర్ కాలనీలో నివసిస్తూ ఉంటారు.సయ్యద్ పా ష అతని కుమార్తె బిడ్డ (మనవరాలు) ఉస్మా తో వాళ్ళ ఇంటి పక్కన నివసిస్తున్నసోయల్ ఖాన్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని



ఈనెల 2న సోహెల్ వాళ్ళ ఇంటికి సయ్యద్ పాష అతని భార్య రజియా వెళ్లి అడిగారు. సోహెల్ వాళ్ళ తల్లి రెహనా బేగం ,చెల్లెలు సుహానా బేగం ఇద్దరు కలిసి సయ్యద్ పాష ను,భార్య రజియను కొట్టారు. తిరిగి సాయంత్రం జరిగిన గొడవను మనసులో పెట్టుకొని ఆరిఫ్ ఖాన్,అతని భార్య రెహనా బేగం,కూతురు సుహానా బేగం,కొడుకు సోహెల్ ఖాన్,బామ్మర్ది షేక్ పర్వేజ్ వీరందరూ కలిసి సయ్యద్ పాషా వాళ్ళ ఇంటి మీద దాడి చేసి సయ్యద్ పాష అల్లుడైనటువంటి షేక్ గౌస్ ని, ఆరిఫ్ ఖాన్ తన వెంట ఇంట్లో నుంచి తీసుకొచ్చిన కత్తితో తో పొడిచాడు. సోహెల్, పర్వేజ్,రెహనా బేగం,సుహానా బేగం కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో షేక్ గౌస్ తో పాటు పరానా బేగం ,సయ్యద్ ఫయాజ్ లకు కూడా గాయాలయ్యాయి. సయ్యద్ పాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులు ఆరిఫ్ ఖాన్,సోయల్ ఖాన్,షేక్ పర్వేజ్ లను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# ఐపీఎల్ టోర్నీకి ఆదరణ పెరుగుతుంది

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,మార్చి 04 :**
టాటా ఐపీఎల్ గతంలో కంటే పెద్దదిగా,వినోదాత్మకంగా,ఉత్తేజకరంగా మారిందని,రోజు రోజుకి క్రికెట్ క్రీడ వీక్షకులు పెరుగుతున్నారని బీసీసీఐ ప్రతినిధి,గాజుల మోహన్,నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,ఇందూర్ క్రికెట్ ప్రేమికుల కోసం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్లో శని,ఆదివారలు ఫ్యాన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని క్రీడా ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. క్రికెట్,క్రీడలు,ఇష్టమైన జట్లు మరిన్నింటిపై అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేయడంతో,ఐపీఎల్ 2025 అభిమానులను ఫ్యాన్ పార్క్‌లతో తీసుకువస్తున్నదని,దేశంలోని 50




నగరాల్లో అభిమానులను తాకుతూ,ఫ్యాన్ పార్క్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్‌ను ఆక్రమించుకోనున్నాయన్నారు. ప్రతి వేదిక కూడా ఈ యాక్షన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని,ప్రతి ఉత్కంఠభరితమైన క్షణాన్ని పెద్ద తెరలపై బంధించి,అభిమానులకు స్టేడియం లాంటి అనుభవాన్ని అందిస్తుందన్నారు. ప్రవేశం పూర్తిగా ఉచితమని ఐపీఎల్ అధికారిక స్పాన్సర్ల సంగీతం,వస్తువులు,ఆహార దుకాణాలు, పానీయాలు,కొన్ని వినోద కార్యక్రమాలతో ఆనందం ఉత్సాహం రెట్టింపు అవుతాయన్నారు. కాబట్టి ఏ అభిమాని కూడా దీన్ని మిస్ చేసుకోవద్దు అన్నారు. ప్రతి సీజన్ మునుపటి కంటే పెద్దదిగా మారుతున్నందున ,ఈసారి 10 లక్షలకు పైగా క్రికెట్ అభిమానులు ఫ్యాన్ పార్కుల వద్ద ఈ పిచ్చిని అనుభవించే అవకాశం ఉందన్నారు. ఇందూర్ నగరంలోని ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సంఘాన్ని సజీవంగా తీసుకురావాలని, బౌండరీలు, హ్యాట్రిక్‌లు స్పిన్ హిట్‌లను చూడండని విజ్ఞప్తి చేశారు.

# సన్నబియ్యం పంపిణీని పకడ్బందీగా పర్యవేక్షించాలి








**– అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**– ప్రతీ నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి...**

**– కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్,సీ.ఎస్ శాంతికుమారి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరే,ఏప్రిల్ 04 :**
దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ,పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు.ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని,రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ,అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేశాయని,70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని,రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి అన్నారు.ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ విజయవంతం అవుతోందని,ప్రజలు సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.కాగా,రేషన్ దుకాణాలకు బియ్యం నిల్వలు సకాలంలో చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని,రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్ వద్ద ఆహార భద్రత కార్డులలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని,ఎక్కడైనా అవినీతి,అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు హాజరు కానున్నారని,ఈ సందర్భంగా సన్నబియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి సీఎం భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం ప్రాముఖ్యతను చాటేలా జిల్లాలలో కూడా వీలైతే ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిరుపేదల ఇళ్లలో,కాలనీల్లో వారితో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని,పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్,మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాల కోసం మహిళా హత్య

**– వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య...**




**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 04 :**
బంగారు ఆభరణాల కోసం ఓ మహిళను హత్య చేసిన కేసును పోలీసులు చేదించారు.నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో పాంగ్రా లో ఒంటరి మహిళను హత్య చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటనలో నేరస్తుడిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.ఈ మేరకు శుక్రవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత నెల 28న కొత్త మౌనిక అనే మహిళ నాలుగవ పోలీస్ స్టేషన్ లో తన తల్లి చారుగొండ చంద్రకళ,(55) పాంగ్రా గ్రామం లోని తన ఇంటిలో ఒంటరిగా ఉంటున్నదని, మార్చ్ 24వ తేదీ నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో 28వ తేదీన ఉదయం పాంగ్రా లోని తన తల్లి ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన తల్లిని గొంతుపై నరికి చంపి ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి వస్తువులను దొంగిలించినారని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ కూతురు మౌనిక ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు టౌన్ సీ ఐ శ్రీనివాస్ రాజు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది బోర్గాం గ్రామ శివార్లలో శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగా శంషాబాద్ విజయ్ అనే యువకుడు హీరో హోండా మోటార్ సైకిల్ పైన వస్తూ పోలీసులను చూసి పారిపోవటానికి ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకొని విచారించగా మహిళను హత్య చేసింది తానేనని చేసిన నేరం ఒప్పు కోవడం జరిగిందన్నారు. పాంగ్రా గ్రామ శివార్లలో ఇంట్లో మృతురాలు ఒంటరిగా వున్న విషయం గమనించి ఆమెతో కల్లు త్రాగుతూ పరిచయం పెంచుకొని ఆమె మీద వున్న బంగారు వెండి ఆభరణాలు దొంగిలించుకోవాలని ప్లాన్ చేసి గత నెల 23 నాడు అదివారం మృతురాలి ఇంటికి వెళ్ళి కలిసి కల్లు త్రాగించి అదే రోజు అర్ధరాత్రి ఆమెను లేపి ఆమె ధరించిన బంగారు చెవి కమ్మలు,మాటీలు,వెండి పట్టగొలుసులు,ఆమె సెల్ ఫోన్ లను తీసుకొని తాను తెచ్చుకొన్న కత్తి తో ఆమె గొంతు పై దాడి చేసి చంపి వెళ్ళి పోయాడు. వెళ్తూ వెళ్తూ పాంగ్రా గ్రామం లో ఒక ఇంటి ముందు పార్క్ చేసి వున్న హీరో హోండా స్పెండర్ మోటార్ సైకిల్ ను దొంగిలించు కొని ఆ బండి పైన పారి పోయాడని తెలిపారు.మోటార్ సైకిల్ దొంగతనానికి సంబందించి పోలీస్ స్టేషన్ లో గత నెల 29న కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వాహనం చోరీ కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుని అరెస్టు చేయడం జరిగిందన్నారు.నేరస్తుడు తనకు రక్తపు మరకలు అంటిన తన షర్టు, బెడ్ షీట్ ను కాల్చి,దొంగిలించిన సెల్ ఫోన్ ను,చీకట్లో పడేసి,సాక్ష్యం లేకుండా చేయటానికి ఈ వస్తువులను దొరకకుండా చేశానని ఒప్పుకున్నాడని అతని వద్దనుండి 7 గ్రాముల బంగారు ఆభరణాలు,75గ్రాముల వెండి,బైక్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.నేరస్తుడు ప్రభుత్వ హాస్పిటల్,రైల్వే స్టేషన్ లో తింటూ ఉంటాడని,స్థిర నివాసం లేదనీ సిపి తెలిపారు.ఈ కేసు చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నిజామాబాద్ ఏసీబీ రాజ వెంకట్ రెడ్డి,నగర సీఐ శ్రీనివాస్ రాజు,నాలుగవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్,కానిస్టేబుళ్లను సీపీ అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాల సంఖ్య పెంచాలి...





**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ..**

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
ప్రభుత్వ ఆసుపత్రుల లోనే ప్రసవాల సంఖ్య పెంచాలని,విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ హెచ్చరించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాహుల్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.సమతా, ఆర్.ఎం.ఓ.డా. రహీం తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ ఆసుపత్రి ఆవరణలో ఆశ వర్కర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాల సంఖ్య పెంచాలని, మాత శిశు మరణాలు లేకుండా చూడాలని, గర్భ వతులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్ సమస్యలపై చర్చించి, గర్భవతుల సేవలలో, విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

# కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కార్యదర్శిని కలిసిన ఎంపీ,ఎమ్మెల్యే

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మార్చి 04 :**
కేంద్ర గృహనిర్మాణ,పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ అర్వింద్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పట్టణాల అభివృద్ధి,పురోగతిపై చర్చించారు. వారివెంట జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతీలక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకుడు మోరేపల్లి సత్యనారాయణ తదితరులున్నారు.



# యాక్సిడెంట్ కేసులో 10000 జరిమానా...

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 04..**
బోధన్ పట్టణంలో ఓ యాక్సిడెంట్ కేసులో నిందితునికి 10000 జరిమానా విధిస్తూ తీర్పు ఖరారైనట్లు పట్టణ ఎస్.హెచ్. ఓ వెంకటనారాయణ తెలిపారు. 2019 సంవత్సరంలో జరిగిన ఆక్సిడెంట్ కేసులో మహమ్మద్ రఫీ అనే వ్యక్తిని శుక్రవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజిత ఎదుట హాజరు పరచడంతో సదరు నిందితునికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్.హెచ్.ఓ. పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అహంకార ధోరణి



**కబురు న్యూస్,ఏర్గట్ల,ఏప్రిల్ 04 :**
కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా తొర్తి గ్రామంలో నిర్వహించిన పాదయాత్రలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అవమానించారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరిగేలా గణేష్ తొర్తి,గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు.శుక్రవారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేస్తూ పక్కపక్కనే ఉన్న గాంధీ విగ్రహానికి పూలదండ వేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేయకుండా అవమానించారని,వాళ్ళ అసలు రూపము బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ అజ్మత్ బి ఆర్ ఎస్ నాయకులు ఆమ్జాద్ పేపర్ భూమన్న రాజ్ కుమార్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎం రేఖ గుప్తాను కలిసిన ఎంపీ..ఎమ్మెల్యే



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 04 :**
ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేఖ గుప్తాని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,ఎంపీ అరవింద్ ధర్మపురితో కలిసి ఢిల్లీ సచివాలయంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి ప్రభుత్వం మహిళలకు పెద్ద పిఠ వేస్తుందనడానికి ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన రేఖ గుప్తాని ముఖ్యమంత్రిగా చేయడమే అందుకు నిదర్శనమన్నారు.బిజెపి పార్టీలో నిబద్ధతతో పని చేస్తే కార్యకర్తలను సైతం పార్టీ అందలం ఎక్కిస్తుందని అలా సంఘ్ నుండి సామాన్య కార్యకర్తగా నేడు ఢిల్లీకి అధినేత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేఖ గుప్తా ఆదర్శమన్నారు.మహిళలను రాజకీయంగా రాణించాలి అనే ఉద్దేశంతోనే బిజెపి మహిళా రిజర్వేషన్ బిల్ కూడా తీసుకురావడం జరిగిందని,అవినీతి అప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు చీపురుతో ఊడ్చి చెత్త బుట్టలో వేసారన్నారు.నరేంద్రమోదీ నాయకత్వాన్ని దేశాప్రజలందరు కోరుకుంటున్నారని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఢిల్లీలో ఎగిరిన కాషాయ జెండా తెలంగాణలో గల్లీ,గల్లీలో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేసారు.

# రాత్రి వేళ దుకాణాలు,హొటళ్లు తెరిచి ఉంచిన వ్యాపారులకు జైలుశిక్ష



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 04 :**
రాత్రి వేళ దుకాణాలు,హొటళ్లు తెరిచి ఉంచిన పలువురు వ్యాపారులకు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు.పాన్ షాపులు తెరిచి ఉంచిన సయ్యద్ తాజముల, అమీరా?న్,హొటళ్లు తెరిచి ఉంచిన నదీముల్లా,షేక్ షాబుద్దీన్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా,న్యాయమూర్తి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.నిర్ణీత సమయం తరువాత దుకాణాలు, హొటళ్లు తెరిచి ఉంచేవారిపై కఠిన చర్యలు తప్పవని 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి స్పష్టం చేశారు.

# మట్కారాయుళ్ల కు జైలు శిక్ష

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 04 :**
నగరంలోని మిర్చి కంపౌండ్ ఏరియాలో మట్కా ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు 1వ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు.పట్టుబడిన షేక్ జునైద్, కాశీపతి, ఇబ్రహీంను కోర్టులో హాజరు పర్చగా స్పెషల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి నూర్జహాన్ ఒక్కొక్కరికి రెండు రోజుల సాధారణ జైలుశిక్షతోపాటు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారన్నారు.



# క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

- ఏడుగురి అరెస్టు..పరారీలో తొమ్మిది మంది..
- బెట్టింగ్ నిర్వాహకులు మహారాష్ట్ర వాసులు...
- వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య...




**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 04 :** యువకులను టార్గెట్ గా చేసుకొని బెట్టింగ్ యాప్ లు నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు.జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడారు.మహారాష్ట్రకు చెందిన వారు బెట్టింగ్ లు నిర్వహిస్తుండగా ఇక్కడి వారు ఏజెంట్లు,సబ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారని,నిజామాబాద్,ఆర్మూర్ లో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేయగా, తొమ్మిది మంది పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు.నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భారతీరాణి కాలనీలో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్,టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎస్సైలు గంగాధర్,లక్ష్మయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు.తన ఇంటి వద్దే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్ తోపాటు షేక్ నదీం,షేక్ జునైద్,షేక్ రెహాన్ లను అదపులోకి తీసుకున్నారు.సాలూరాకు చెందిన షకీల్,నిజామాబాద్ ఆటోనగర్ కుచెందిన షేక్ నజీబ్,మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన సచిన్,ఆరెంజ్ ట్రావెల్స్ లో పనిచేసే నిజామాబాద్ కు చెందిన రమేశ్ పరారీలో ఉన్నారు.ఏ1గా ఉన్న షేక్ ముజీబ్ అహ్మద్ పై గతంలో గేమింగ్ చట్టం ప్రకారం కేసులున్నట్లు సీపీ తెలిపారు.ఆర్మూర్ లో ఏసీపీ వెంకటేశ్వర్రెడ్డి, సీఐ సత్యనారాయణ,ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ ఆడుతున్న గట్టడి వద్ద గౌతమ్,దయాల్ సునీల్,జాజు రంజిత్ లని అరెస్టు చేశారు.గట్టడి శ్రీకాంత్ తోపాటు హర్యానాకు చెందిన విపుల్ మంగ్,మహారాష్ట్రకు చెందిన బంటు పలాస్,బబ్లూ ఠాకూర్, వినాయక్ పరారీలో ఉన్నారు.నిజామాబాద్,ఆర్మూర్ లో పట్టుబడిన వారి నుంచి పోలీసులు నగదు, సెల్ ఫోన్ లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారిని పోలీసులు విచారించగా బెట్టింగ్ మూలాలు మహారాష్ట్రలో ఉన్నట్లు తేలింది.అక్కడి వారే స్థానికులను ఏజెంట్లుగా,సబ్ ఏజెంట్లుగా నియమించుకుని యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని, ఇప్పటి వరకు 1200 మంది యువత యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు పొందినట్లు తెలిసింది. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ కు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు మాస్టర్ గా ఉండగా, అతనిపైన మరోవ్యక్తి సూపర్ మాస్టర్ గా ఉన్నాడని, మాస్టర్ కింద బుకీగా ఉండాలని నిజామాబాద్ నగరానికి చెందిన పలువురికి యూజర్ ఐడీలు పాస్ వర్డ్ లు ఇచ్చినట్లు సీపీ తెలిపారు.నేరస్థులను పట్టుకోవడంలో కృషి చేసిన ఆర్మూర్ సి.ఐ పి. సత్యనారాయణ,టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య,నిజామాబాద్, ఆర్మూర్ ఎస్.ఐలు, ఆర్మూర్ పోలీసు సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య రివార్డులు ఇచ్చి అభినందించారు.

**పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి**

ఈజీ మనీ అంటూ దొడ్డి దారిన డబ్బులు సంపాదించాలనే ఓ దురాలోచనకు గురై బెట్టింగులకు పాల్పడుతున్న యువత ధోరణిని తల్లిదండ్రులు గమనించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు.బెట్టింగ్ నిర్వాహకుల ప్రలోభాలకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. తమ పిల్లల ధోరణిలో ఏదైనా మార్పు కనిపిస్తే, పసిగట్టిన తల్లిదండ్రులు వారిని దరికి చేర్చుకొని విషయాన్ని పసికట్టి వారిలో మార్పు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు. బెట్టింగ్ చట్టరీత్యా నేరమని అలాంటి వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. బెట్టింగ్ అరికట్టాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన గుర్తు చేశారు. బెట్టింగ్ల పట్ల ఎలాంటి అనుమానాలు కలిగిన వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. బెట్టింగ్ ల పట్ల సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.సమాచారం ఇవ్వడంలో ఎలాంటి సందేహాలు అక్కరలేదని,పోలీసు శాఖ పట్ల పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగి ఉండాలని ప్రజలను,ప్రజాప్రతినిధులను ప్రతి ఒక్కరిని ఆయన కోరారు.నిషేధిత మత్తు పదార్థాలు కానీ బెట్టింగులు పట్ల ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ధాన్యం సేకరణ వివరాలను పక్కాగా నమోదు చేయాలి

- రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలి...
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన...









**కబురు న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 04 :** కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి తప్పనిసరిగా రసీదులు అందించాలని అన్నారు. రెంజల్ మండలం దూపల్లి, దండిగుట్ట, రెంజల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరిస్తున్నారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు పంపించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దూపల్లి, దండిగుట్ట కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లలో వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్టర్లలో విధిగా వివరాలు రాయాలని, రైతులకు కూడా ధాన్యం రకం, ఎంత పరిమాణంలో వారి నుండి ధాన్యం సేకరించారు తదితర వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ లోనే తొలిసారి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఐకేపీ మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ ప్రక్రియలో సహకారం అందించాలని సొసైటీల సీఈఓ లకు సూచించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ త్వరత్వరగా జరగాలని, హమాలీల కొరత, లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ధాన్యం తూకంలో తేడాలు లేకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 100 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈసారి సుమారు యాభై శాతం వరకు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతోందని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు,తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఐకేపీ ఏపీఎం చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డిఎం సుఖేందర్ రెడ్డి



**కబురు న్యూస్, పరిగి ఏప్రిల్ 4:** పరిగి డిపో నూతన మేనేజర్ గా సుఖేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఆర్టీసీ కృషి చేయాలని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమయానికి ఆర్టీసీ బస్సులు నడిపించగలరని వారికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇంచార్జ్ సోమ్ల నాయక్ , అకౌంట్ ఇన్చార్జి విజయ్ కుమార్, డిపో ఆయిల్ సెక్షన్ ఇన్చార్జి మల్లయ్య, కులకచర్ల మాజీ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

## పేద బతుకుల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ



**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండు వెంకటేష్**

**కబురు న్యూస్, పరిగి ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని మన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పరిగి మండలం రాపోలు గ్రామంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండు వెంకటేష్. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రతి ఒక్క పేదవారికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశం తో పేదలకు దొడ్డు బియ్యం వద్దు సన్న బియ్యం పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కడుపునిండా సన్న బియ్యం అన్నం తినాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు డు ఉప్పరి రాకేష్ సాగర్, మండల కోశాధికారి ఈశ్వర చారి, సీనియర్ నాయకులు వి.నరసింహ రెడ్డి, పరిగి సామిల్ , డీలర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే టిఆర్అర్

**కబురు న్యూస్, పరిగి ఏప్రిల్ 4:** పరిగి పట్టణంలోని 4వ వార్డుకి చెందిన వెంకటరమణమ్మ భర్త నాగిరెడ్డి కి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే ప్రభుత్వం తరుపున చికిత్స నిమిత్తం 3,00,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్.ఓ.సి నీ వార్డ్ ఇంచార్జి రామకృష్ణ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు జగన్,

## రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయడం దేశంలోనే చారిత్రాత్మకం

**మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ రెడ్డి**



**కబురు న్యూస్, పరిగి ఏప్రిల్ 4** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పథకంలో భాగంగా పరిగి మండల పరిధిలోని రాఘవాపుర్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారా యణ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రతి నెల రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం ఒక్కరికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నారని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో సన్న బియ్యం పంపిణీ లేకపోయిన కూడా పేదలను దృష్టిలో ఉంచుకొని అందరికీ ఉన్నత వర్గాలు తినే భోజనం అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యాన్ని ప్రారంభించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలను చేర్చుకోవడం వంటి అవకాశాన్ని మనకు అందించారు అని అన్నారు. పరిగి నియోజకవర్గంలో పేదలకు కొత్త రేషన్ కార్డులు వచ్చేందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక కృషి చేశారనీ, యువతకు రాజీవ్ ఆరోగ్య పథకం ద్వారా రుణాలను అందిస్తున్నారు అన్నారు. గ్రామాలలో పేదలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 కే గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు మంజూరు, రేషన్ కార్డులు, రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి పథకాలను అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బి.రాములు, పంచాయతీ కార్యదర్శి వేమారెడ్డి, రేషన్ డీలర్ ఇన్చార్జి మమత, నాయకులు జి.రాములు, వై జంగయ్య, విజయేందర్ రెడ్డి, జె.శ్రీనివాస్,వి.వీరాచారి, బాలయ్య, చంద్రయ్య, వై.రాములు, శివకుమార్ , పెద్ద వెంకయ్య, బొర్ర అంజిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ గ్రామములో మెడికల్ క్యాంపు



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
ఆర్జీ 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామములో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపు లో సాదారణ జబ్బులు, మధుమేహం, బీపీ యొక్క లక్షణాలు, దుష్ప్రభావాలు మరియు నివారణ చర్యల గురించి పలు సూచనలు సలహాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కారం పద్మ తెలియజేస్తూ సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయని, మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. సాదారణంగా దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చని నివారణ-నియంత్రణకు సంబందించిన వివిధ మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్, అధిక సంఖ్యలో గ్రామస్తులు తమ ఆరోగ్య పరిరక్షణ కొరకు మెడికల్ చేకప్ చేశారు.

## హెచ్.అర్.డి జిఎంకు సన్మానం



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
నూతనంగా జిఎం (హెచ్.అర్.డి) కొత్తగూడెంగా పదవి బాధ్యతలు చేపట్టిన జి.రఘుపతిని ఆర్జి 1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్, అధికారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కీలకమైన జిఎం హెచ్అర్.డిగా పదవి బాధ్యతలు చేపట్టటం ఆనందంగా ఉందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధన లక్ష్మీబాయి, జివిటీసీ మేనేజర్ డినేల్ కుమార్, శ్రావణ్ కుమార్, దాసరి శ్రీనివాస్, వీరా రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**కబురు న్యూస్, రామగిరి ఏప్రిల్ 04.**
శుక్రవారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్



బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు,తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పాద యాత్ర నిర్వహించారు.ముస్త్యాల గ్రామములో వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుందిళ్ళ కృష్ణ,గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి విజేందర్,కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి,పోతరాజు,రామగిరి నాగరాజు,పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సుందిల్ల సురేష్,మాజీ వార్డ్ మెంబర్ రక్షిత్,సుందిల్ల రాము,రామగిరి రాజనర్సు,కంది శ్రీనివాస్,తదిత

# గంగానగర్ మిలీనియం బ్లాక్ లో జిఎం పాదయాత్ర కార్యక్రమం

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
గోదావరిఖని గంగానగర్ మిలీనియం బ్లాక్ లో ఉద్యోగుల వసతులు, సంక్షేమంలో భాగంగా జిఎం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆర్జి 1 జిఎం డి.లలిత్ కుమార్, గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు కలిసి నిర్వహించారు. ఉద్యోగుల క్వార్టర్లలో అందుతున్న సదుపాయాలను, క్వార్టర్లలో సానిటేషన్, త్రాగునీటి సరఫరా, సివిల్ వర్క్స్, ఎలక్ట్రికల్ సంబందించి స్వయంగా ఉద్యోగులను మరియు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు నీటి సరఫరా జరుగుతున్నదా లేదా క్వార్టర్లలో సానిటరీ సంబందించిన సమస్యలు ఆరాధిశారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయాలు కలిగిన క్వార్టర్లలలో ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి



తీసుకురావాలని జిఎం తెలియజేశారు. పరిసరాలలో చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కంపెని కార్మికుల సంక్షేమం కోసం అనేక వససులు, సదుపాయాలూ కల్పిస్తుందని అన్నారు. ఉద్యోగుల క్వార్టర్ లలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించుటకు కంపెని ఎల్లప్పుడూ ముందు ఉంటుందని జిఎం తెలిపారు. కార్మికుల క్వార్టర్ లలో సానిటేషన్, విద్యుత్, త్రాగునీటి సరఫరా, సివిల్, ఎలక్ట్రికల్ సంబందించి ఎలాంటి ఇబ్బందులు కలగా కుండా చూడాలని సంబందిత అధికారులను జిఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐ.టి.యు.సి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్.సి సివిల్ వర వరప్రసాద్, ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి కర్ణ, సీనియర్ పిఒ హనుమంత రావు, సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి
## ఏప్రిల్ 19 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

– సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 4**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కార్మికులందరికీ కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఒక్కో గ్రామపంచాయతీలో మూడు నుండి ఆరు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, ఇప్పటికైనా సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనట్లయితే, తదుపరి జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని



అనేకసార్లు ప్రభుత్వానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కమిషనర్ గార్లకి పంచాయతీ కార్మికుల సమస్యలు మొరపెట్టుకున్నప్పటికీ పరిష్కారం చేయని యెడలనే గత్యంతరం లేని పరిస్థితులలో పంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర యూనియన్ నాయకత్వంతో చర్చించి పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ విధానం రద్దుచేసి, కేటగిర్ల వారిగనే పనులు చేపించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు అందించాలని, ఆన్లైన్లో నమోదు లేని కార్మికుల పేర్లను నమోదు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఇమ్మడి శ్రీకాంత్, రాజు, బిక్షపతి, సారయ్య, వంశీ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సి.హెచ్.పి,బేస్ వర్క్ షాప్ ఉద్యోగులను అభినందించిన ఆర్.జి-3 జి.యం

**కబురు న్యూస్, రామగిరి ఏప్రిల్ 04.**
ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం ఓ.సి.పి-1 ఉపరితల గనిలోని సి.హెచ్.పి,బేస్ వర్క్ షాప్ లలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు,ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడమే కాకుండా,77.53 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినందుకు,అలాగే ఒకే రోజు సుమారు 31 వేల టన్నుల బొగ్గును రవాణాచేసి రికార్డు



సృష్టించినందుకు గాను సి.హెచ్.పి. అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయడంలో సి.హెచ్.పి,ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు.తదుపరి బేస్ వర్క్ షాప్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఎప్పటికప్పుడూ భారీ యంత్రాలను మరమ్మతులు చేసి,అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన బేస్ వర్క్ షాప్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.బొగ్గు ఉత్పత్తి చేయడంలో భారీ యంత్రాల వినియోగం,వాటిని మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమని అన్నారు.ఇందుకు కృషి చేసిన కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో,భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని,అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,డిజియం కాశీ విశ్వేశ్వర రావు,అధికారులు జి.వి.సత్య నారాయణ,నజీర్ అహ్మద్,పిట్ సెక్రటరీలు జి.శ్రీనివాస్,కిషన్ నాయక్,పూర్ణాకర్, జె.దామోదర్ రావు,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
గోదావరిఖని పట్టణంలోని 38వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్ వాడి నిర్వహకురాలు జి.రజిత ఆధ్వర్యంలో పిల్లలకు బలపముతో పలకపై అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పిల్లలకు విద్యాబోధనతోపాటు పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి ఆయా అరుణ, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ ముత్తోజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. స్వర్ణకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కరోనా కష్ట కాలంలో సఫాయి కార్మికులు యొక్క త్యాగానికి చలించినటువంటి నరేంద్ర మోడీ

**- సఫాయి కార్మికులు యొక్క కాళ్ళు కడిగి వాళ్ళని సన్మానం చేసారు.**





**కబురు న్యూస్, ఏప్రిల్ 4**
హెల్త్ డిపార్ట్మెంట్ లో పని చేసే శానిటైజ్ వర్కర్స్ కి కూడా సన్మానం చెయ్యటం మనం చూసాం.అయితే.. ఆ సమయంలో చాల మంది చనిపోయారు. వాళ్ళ సమస్యని పరిష్కరించమని కోరటం జరిగింది.అదేవిధంగా మా దగ్గర ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ ఉంది. సుచిత్ర స్టేషన్ మిలిటరీ ల్యాండ్ ని ఆనుకొని ఉంటది. వాళ్లకు బాట బందు చేయడం వల్ల ఆ రైల్వే స్టేషన్ నిర్మానుష్యం అయిపోయింది కాబట్టి అక్కడ రోడ్ ఏర్పాటు చేయమని కోరినం. ఇతర డిఫెన్సె కు సంబందించిన సమస్యల గురించి కూడా రాజ్ నాథ్ సింగ్ గారితో మాట్లాడం జరిగింది.RUB ROB లు లేక గంటల తరపడి లక్షల మంది ఇబ్బంది పడుతున్న సమస్య కాబట్టి దాని మీద కూలంకషంగా రైల్వే మంత్రి గారితో మాట్లాడాము, సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒక్క దగ్గర కూడా వందేభారత్ ట్రైన్ ఆగడం లేదు.. వందే భారత్ ట్రైన్ మా దగ్గర కూడా ఆపాలని కోరడం జరిగింది.రైల్వే మంత్రిత్వ శాఖలో చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభం చేసారు. వివిధ రైళ్లు వివిధ స్టేషన్ల లో ఆగడం కోసం పరిష్కార మార్గాలు అడిగాము. వారు కూడా అంగీకరించడం జరిగింది.మల్కాజగిరి పార్లమెంట్ పరిధిలో చెరువులన్నీ మంచి నీటితో ఉండేది, ఇప్పుడు దుర్గాంధపూరితంగా మారిపోయింది. స్టేట్ గవర్నమేంట్ దగ్గర డబ్బులు లేవు కాబట్టి జలశక్తి మిషన్ ద్వారా డ్రైనేజి ,డ్రింకింగ్ వ్యవస్థ కోసం, చెరువులోకి వచ్చే డ్రైనేజి డైవర్ట్ చేసే దాని కోసం 133 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిని సంపూర్ణంగ వినియోగించాలని జల శక్తి మినిస్టర్ గారిని కోరడం జరిగింది.అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ ని కలిసి ఇవాళ స్వచ్ఛ భారత్ కింద, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల కు ఏదైతే కేంద్ర ప్రభుత్వం నేరుగా డబ్బులు ఇచ్చి డెవలప్ చేస్తుందో, స్వచ్ఛ భారత్ కింద మల్కాజగిరి పార్లమెంట్ పరిధి మినీ ఇండియా గా ఉంటుంది కాబట్టి అన్ని రాష్ట్రాల, జిల్లాల ప్రజలు నివసించే అడ్డా కాబట్టి , పేద వాళ్ళ నివసించే బస్తిలలో మౌలిక వసతులు కోసం వారిని కొంత డబ్బు అడగటం జరిగింది. వారు కూడా సహాయం చేస్తాము అని చెప్పటం జరిగింది.తెలంగాణ వ్యాప్తంగా సిఆర్ఎఫ్ కింద ఉన్న రోడ్లుకు కొంత ఎక్కువ ఫండ్స్ ఇచ్చి తెలంగాణాలో ప్రజలకు మెరుగైన రోడ్ల సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.17 పార్లమెంట్ సీట్లలో 8 సీట్లను భారతీయజనతా పార్టీ గెలిచింది. 36 శాతం ఓట్లు వేశారు కాబట్టి తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరంగ తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులతో సహా ఎంపీలు అందరం కూడా ప్రయత్నం చేస్తున్నాం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధిచినటువంటి భూముల విషయంలో అప్పనంగా, అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా అమ్ముకునే ప్రయత్నం చేస్తే ఊరుకోము. ఇవాళ మేము భూపేంద్ర యాదవ్ గారి దగ్గర వెళ్ళాము, పర్యావరణం దెబ్బతింటుందని చెప్పడం జరిగింది. ఆ ప్రాంతంలో ఔషధ మొక్కలు విపరీతంగా ఉన్న ప్రాంతం ఎలా అనుమతి ఇస్తారు అని కోరితే వారు వెంటనే లెటర్ రాసి ఆపించారు. ఆ భూమిని కాపాడే ప్రభుత్వం చేశాము. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా వ్యవహరించవద్దని ఇవాళ సుప్రీం కోర్టులో కూడా దానికి సంబంధించినటువంటి ఆర్గుమెంట్ జరిగింది. రేవంత్ రెడ్డి గారు ఇన్ని హామీలు ఇస్తూ ఉన్నారు మీరు ఎలా అమలు చేస్తారు అంటే.. మేము అన్నీ చేస్తాము అన్నారు. ఇవాళ చతికల పడ్డారు. బడ్జెట్ ప్రసంగం మీద ఎవరు విమర్శించకుండానే ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏందో అందరికి అర్థమైంది. రేవంత్ రెడ్డి ని ఒకటే కోరుతున్నాం నువ్వు కొత్త కావచ్చు కానీ పార్టీ కొత్త కాదు. ఇలాంటి హామీలు ఇచ్చే ముందు ఆలోచించుకోవాలి. అనాలోచితంగా హామీలు ఇచ్చి ఇవాళ ప్రభుత్వపరమైన భూములు మాత్రమే కాకుండా విశ్వ విద్యాలయాల భూములు అమ్మి పిల్లలకి చదువు దూరం చేసే పిచ్చి ప్రయత్నాలు చెయ్యద్దు అని మేము డిమాండ్ చేస్తున్నాము.

**Q: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నుండి భూములు అమ్ముతున్నారు అభివృద్ధి చేస్తున్నారు ఇప్పుడే ఎందుకు ఇంత పెద్ద వివాదం వస్తుంది...?**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి గారు భూములు అమ్మే ప్రతిపాదన పెట్టి, 12 వేల కోట్ల రూపాయలు భూములు అమ్మకం ద్వారా వస్తాయని బడ్జెట్లో పెట్టిన నాడు తెలంగాణ ఉద్యమకారుడుగా అసెంబ్లీలో దానిని వ్యతిరేకించాము.%ు%. ప్రజల ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసమే భూములు అమ్ముతున్నాం అంటున్నారు..?

**ఏం అభివృద్ధి చేస్తావు నువ్వు...**
**చెరువులన్నీ కలుషితమైపోయాయి,**
పార్కుల స్థలాలన్నీ ఆక్రమణకు గురైపోయాయి. ఆడుకోవడానికి, వాకింగ్ చేయడానికి జాగా లేకుండా అయిపోయింది. ప్రభుత్వ భూములలో గొప్ప గొప్ప ఫ్యాక్టరీలు, ఇన్స్టిట్యూట్ లు పెట్టి ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయండి కానీ అలాంటి భూముల్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అమ్ముకుంటారా..!

**Q.జింకలు ఉన్నాయి వన్యప్రాణులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అంటున్నారు...?**

మేము చెప్పడం కాదు వారిని వెళ్లి చూడమని చెప్పండి.
చెట్లు, పక్షులు, జింకలు ఉన్నాయని మేము చూపిస్తున్నాము.

# అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం...

**- గర్భిణీలకు అవగాహన...**
**- పల్లె దావకాన డాక్టర్ సానా ...**




**కబురు న్యూస్, శంకరపట్నం ఏప్రిల్ 4**
మహిళ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల ఆరోగ్యం కోసం చిన్నారుల ఆరోగ్యం కోసం అర్హులైన ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారాన్ని అందజేస్తుందని, కార్పొరేట్ వైద్య సేవలను ప్రభుత్వ దవాఖానాలు కల్పించడం జరుగుతుందని పల్లె దావకాన వైద్య అధికారి సానా అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, కొత్తగట్టు, అంబాల పూర్, ముత్తారం , అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రైడే డ్రై డే, గ్రామసభ నిర్వహించి, మహిళలకు అంగన్వాడి సేవలపై, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై, మహిళల ఆరోగ్యం, చిన్నారుల ఆరోగ్యంపై, పచ్చదనం పారిశు ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లె దావకాన డాక్టర్ సానా మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ వైద్యశాలల

కార్పోరేట్ వైద్య సౌకర్యాలను కల్పిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ దావాఖానాలను వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని సంరక్షణ చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అర్హులైన మహిళలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారం, అందజేయడం జరుగుతుందని అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాలను కాలనీలను పరిశుభ్రంగా పచ్చదనముగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ చేపట్టి కాలుష్య నివారణకు తమ వంతు కృషిచేసి, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమెన్ హెల్ప్లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 10 98, వృద్ధుల హెల్ప్ లైన్ 14 567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 19 30 అనే నంబర్లను వినియోగించుకొని సమాచార అందించాలని సూచించారు. ఈ గ్రామ సభలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రసన ప్రీ స్కూల్ స్కూల్ మేల నిర్వహించినట్లు డాక్టర్ సానా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మ,, అరుణ, హెల్త్ సూపర్వైజర్ అనిల్, ఏఎన్ఎంలు రాణి , కనక లక్ష్మి,అంగన్వాడీ టీచర్ రమాదేవి ,భారతమ్మ, విజయ, సుభద్ర, ఆశా కార్యకర్తలు, ఆయాలు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు ,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 04:**
భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక శారదానగర్ శిశు మందిర్ లో ఏర్పాటు చేశారు. మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కర్ర సంజీవరెడ్డి, భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జుల రామకృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్



గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పల్లికొండ నర్సింగ్, మాజీ బీసీ కార్పొరేషన్ అధ్యక్షులు చుక్కల రాములు యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బోడకుంట జనార్ధన్, మాజీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్ పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ



**కబురు న్యూస్, రామగిరి,ఏప్రిల్ 04.**
శుక్రవారం ఆర్జీ టు ఏరియాలోని వకీల్ పల్లిలో సీనియర్ అసిస్టెంట్ గడ్డం సతీష్ జయశ్రీ కుమారుడు రేయాన్ష్ మొదటి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేశారు.అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం,దాత గడ్డం సతీష్ జయశ్రీ లకు అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్,బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్,అంబటి చిరంజీవి,సంధి శ్రీనివాస్ రెడ్డి,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో గ్రాడ్యుయేషన్ డే:

**- పిల్లలకు పేరెంట్స్ టీచర్స్ రెండు కళ్లలాంటి వారు....ఎన్టీపీసీ ఎస్ ఐ ఉదయ్ కిరణ్:**










**కబురు న్యూస్, రామగుండం:ఏప్రిల్ 04:**
విశ్వభారతి హై స్కూల్లో యూకేజీ పూర్తి చేసుకుని ప్రైమరీ క్లాసు కు వెళ్తున్న 115 విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ముఖ్య అతిథి ఎస్సై ఉదయ్ కిరణ్ జ్యోతి ప్రచురణ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ... మనం ఏ విత్తనం నాటితే అలాంటి ఫలాలే వస్తాయని కావున చిన్ననాటి నుండే మంచి ఆలోచన విధానాన్ని మంచి ప్రవర్తనను అలవాటు చేయాలని పిల్లల ముందు మంచి మాటలు మాట్లాడాలని, మొబైల్స్ ఫోన్స్ కు అలవాటు చేయొద్దని తెలిపారు. చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ....ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు పిల్లల కోసం టైం కేటాయించడం లేదని తప్పనిసరిగా కేటాయించవలసిన అవసరం ఉన్నదని చిన్నారులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ల లాంటివారని ఇద్దరు కలిసి ప్రయత్నిస్తేనే మనము ఎలా కోరుకుంటే అలా తయారవుతారని తెలిపారు. అనంతరం యూకేజీ చదివి పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఎస్సై ఉదయ్ కిరణ్ యూకేజీ పట్టా, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# బయోపిక్‌లో అవకాశం దక్కించుకున్న శివానీ రాజశేఖర్

కబురు సినిమా ఏప్రిల్ 04:
రాజశేఖర్-జీవితల కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటున్నారు నటి శివానీ రాజశేఖర్ . తాజాగా మరో ప్రతిష్టాత్మకమైన సినిమాలో ఆమె అవకాశం సొంతం చేసుకున్నారు. దర్శకుడు కృష్ణకుమార్ రామకుమార్ తెరకెక్కించనున్న జీడీ నాయుడు బయోపిక్‌లో ఆర్ మాధవన్‌తో పాటు స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' తో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితాన్ని తెరపైకి తీసుకొచ్చిన మాధవన్ ఇప్పుడు మరో బయోపిక్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. 'ది ఎడిసన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన జి.డి.నాయుడు బయోపిక్‌లో ఆయన టైటిల్ పాత్ర పోషించనున్నారు. ఆయనతో పాటు శివానీ రాజశేఖర్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. జూన్ నుంచి షూటింగ్‌లో పాల్గొననున్నారు.జి.డి.నాయుడు పూర్తి పేరు గోపాలస్వామి దొరస్వామి నాయడు. కోయంబత్తూర్‌లో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రయోగాలపై ఆసక్తితో పలు రంగాల్లో ఎన్నో ఆవిష్కరణలు చేశారాయన. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ మోటార్‌ను రూపొందించింది ఆయనే. మిరాకిల్ మ్యాన్‌గానూ ఆయన గుర్తింపు పొందారు. జి.డి.నాయుడు వృత్తిపరమైన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని ఈ సినిమాలో చూపించనున్నారని




# పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

కబురు సినిమా ఏప్రిల్ 04:
గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టార్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్(। ఎసష ౼ారుష)ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటు-డు 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.



# మ్యాడ్ స్క్వేర్ ...లడ్డూపాత్రలో విష్ణు

కబురు సినిమా ఏప్రిల్ 04:
గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటు-÷-నంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు.నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు.విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండింగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. ఇతను నటు-డు మాత్రమే కాదు ఫొటోగ్రాఫర్ కూడా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విష్ణు తను తీసిన ఫోటోలు అప్పుడప్పుడు పోస్ట్ చేస్తూ ఉంటాడు. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు..

# ఎంపురాన్ మూడో పార్ట్‌కు సిద్ధం

కబురు సినిమా ఏప్రిల్ 04:
మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఎంపూరన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. ఓ వైపు ఈ సినిమాను పలు వివాదాలు చుట్టు-ముడుతుండగా.. మరోవైపు మూడో పార్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్ లాల్ లీడ్ రోల్‌లో నటించగా.. పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రలు పోషించారు. అతి త్వరలోనే పృథ్వీరాజ్ సుకుమారన్ థర్డ్ పార్ట్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నాడని..ఓ వార్త రౌండప్ చేస్తోంది. కాగా ఈ సారి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో మరో క్రేజీ యాక్టర్ ఉండబోతున్నాడట. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరో కాదు మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్. ఈ కథాంశం తీవ్రంగా ఉంటుందని, అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నేదుంపల్లి అలియాస్ లూసిఫర్ 1982 లో ముంబైకి వచ్చి తన మాఫియా సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రయాణాన్ని ట్రాక్ చేసే నేపథ్యంలో థర్డ్ పార్టు ఉండబోతుందంటూ కథనాలు తెరపైకి వస్తున్నాయి.దీనికి సంబంధించి రెండో పార్టు చివరలో లీడ్‌పై హింట్ కూడా ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సారి ర3లో వివాదాలను నివారించడానికి మేకర్స్ స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- సమాచారం



# ఇంకో పదేళ్లు ఇలాగే ప్రయాణం చేస్తా!



కబురు సినిమా ఏప్రిల్ 04:
"కథానాయికగా నాకు 'కుమారి 21 ఎఫ్' గుర్తింపుని తీసుకొస్తే... నాలోని నటిని ఆవిష్కరించింది 'ఓదెల రైల్వేస్టేషన్'. ఈ సినిమాకి కొనసాగింపు ఈ స్థాయిలో ఉంటుందని, అందులోనూ నేను నటిస్తానని ఊహించలేదు" అన్నారు కథానాయిక హెబ్బా పటేల్. 'ఓదెల రైల్వేస్టేషన్'లో రాధ అనే యువతిగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రని పోషించి మంచి గుర్తింపుని తెచ్చుకుంది. ఆ సినిమాకి కొనసాగింపుగా రూపొందిన చిత్రమే.. 'ఓదెల 2' . ఇందులో తమన్నా ప్రధాన పాత్ర పోషించారు. తొలి భాగంలో సందడి చేసిన హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహ ఇందులోనూ నటించారు. సంపత్ నంది పర్యవేక్షణలో... అశోక్‌తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 17న రానుంది. ఈ సందర్భంగా హెబ్బా పటేల్ గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "దర్శకుడు సంపత్ నంది నన్ను నమ్మడంతోనే 'ఓదెల రైల్వేస్టేషన్' చేశా. ఆ సినిమా నా కెరీర్‌కి ఓ మలుపు. ఆ కథ, అందులో నా పాత్ర చెప్పినప్పుడు నేను ఇలాంటి పాత్రని చేయగలనా? అని అడిగా. కానీ సంపత్ నంది ప్రయత్నించి చూడమని చెప్పారు. ఆయన నమ్మకం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆ సినిమాలోని రాధ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అయితే దానికి కొనసాగింపుగా మరో సినిమా ఉంటుందని అప్పట్లో ఊహించలేదు. తొలి భాగం కంటే భారీగా 'ఓదెల 2' రూపొందడం ఎంతో తృప్తినిచ్చింది. తొలి భాగం సినిమా హత్య నేపథ్యంలో ఆసగే కథ అయితే, ఇది అతీంద్రీయ శక్తుల నేపథ్యంలో సాగే ఓ థ్రిల్లర్ చిత్రమిది". "ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన కథ ఇది. చాలా మలుపులు, థ్రిల్లింగ్ అంశాలు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. నేను జైలు నేపథ్యంలో సాగే సన్నివేశాల్లోనే ఎక్కువగా కనిపిస్తాను. నాకు సోదరిగా తమన్నా నటించారు. తను, నేను కలిసి కొన్ని సన్నివేశాల్లో కనిపిస్తాం. ఈ సినిమాలు నటిగా నాకు చాలా విషయాల్ని నేర్పించాయి. బవశిష్ట కూడా నాలో ఎంతో స్ఫూర్తిని నింపాడు. తనతో కలిసి తొలి భాగంలోనూ నటించా. అశోక్‌తేజ స్పష్టత కలిగిన దర్శకుడు. ఒక మంచి బృందంతో కలిసి పనిచేశాం".

"చాలా రకాల కథలు చేశాను కానీ, ఇప్పుడైతే కామెడీ ప్రధానమైన సినిమాలు చేయాలని ఉంది. నా కెరీర్ పదేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయి. అయినా కెరీర్ పరంగా తృప్తిగా ఉన్నాను. విజయాలు, పరాజయాలు ఏవీ శాశ్వతం కాదు, పనిచేస్తూ వెళ్లడమే ముఖ్యమని నమ్మా. ఇంకో పదేళ్లు ఇలాగే మంచి పాత్రలతో ప్రయాణం చేస్తాననే నమ్మకం ఉంది. తెలుగులో రెండు సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. కన్నడలో ఓ సినిమా చేస్తున్నా".

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com